Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక

Published from Kurnool ···· Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 20 పేజీలు 8 వెల : 5 మంగళవారం 08 జూన్ 2025






# ఉత్సాహంగా

## 'సుపరిపాలనలో తొలి అడుగు'..

నక్కపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరంలో హోం మంత్రి అనిత పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. తెనాలిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కడప జిల్లా లింగాల మండలంలో పర్యటించిన మంత్రి సబిత.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా?అని ఆరా తీశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామన్నారు.

జమ్మలమడుగు మండలం గండికోట, కన్నెలూరులో మంత్రి బీసీ జనార్ధన్ పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయినా.. 'రీకాల్ చంద్రబాబు' కార్యక్రమం చేపట్టడం సిగ్గు చేటని విమర్శించారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు.



2 లో

## వైసాపి తీరును ప్రజల్లో

# ఎండగట్టండి

బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను
ప్రోత్సహిస్తోన్న జగన్
రప్పా రప్పా అంటే భయపడతామా?
నెల్లూరులో కార్యకర్తల భేటీలో లేకేశ్ వెల్లడి

ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా
పల్నాడుపర్యటనలో ముగ్గురుని పొట్టన
పెట్టుకున్న జగన్ నెల్లూరుపర్యటనలో
మండిపడ్డ మంత్రి లోకేశ్

దేశంలోనే ఏపి పాఠశాలలు
ముందుండాలి విద్యలో
నెంబర్‌వన్ చేయడమే నా
లక్ష్యం అందుకే ఛాలెంజ్‌గా
విద్యాశాఖను చేపట్టా వీఆర్
స్కూల్ ప్రారంభోత్సవంతో
మంత్రి లోకేశ్

# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి
వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



2 లో

తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..





2 లో

## వ్యవసాయాభివృద్ధికి

# ఆదుకోవాలని వినతి

శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ
గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి
జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం
మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు



2 లో

## వల్లభనేని వంశీకి

# అస్వస్థత

# వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి



నెల్లూరు: వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళు కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త అని మంత్రి లోకేశ్ అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. అంజిరెడ్డి తాత, మంజులా రెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించకూడదన్నారు. తనను అనేక విధాలుగా అవమానించారని.. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశామన్నారు. దేశ చరిత్రలో 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుందని... ఇందుకు కారణం కార్యకర్తలే అని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు ఏర్పాటు- చేయడం జరుగుతోందన్నారు. ఏదైనా నిర్ణయంలో సమస్యలు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని కార్యకర్తలకు మంత్రి లోకేష్ తెలిపారు. 'నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని' పేర్కొన్నారు. 'నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి' అని లోకేష్ పిలుపునిచ్చారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీ-న్లు, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అందజేస్తున్నట్లు- మంత్రి వెల్లడించారు. అలాగే డీఎస్సీ ద్వారా ఆగస్టు నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ల్యాండ్ -టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నామని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. జగన్ రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు- 11 అయ్యాయనన్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని... బాధ్యతగా పనిచేయాలని.. మార్పు కోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలని కార్యకర్తలకు మంత్రి లోకష్ దిశానిర్దేశర చేశారు.

సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1,500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి



న్యూఢిల్లీ:గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం ఢిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహి ంచి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళు న్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం




హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో అరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు.

# గ్రూప్-1 పై వాదనలు పూర్తి

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత

విజయవాడ: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శ్వాస తీసుకోవడంలో వంశీ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన కుటు-ంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయన్ని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు- తెలుస్తుంది. మరికొద్ది రోజుల పాటు- ఆయనకు చికిత్స అందించాల్సి ఉంటు-ందని వంశీ కుటు-ంబ సభ్యులకు వైద్యులు స్పష్టం చేసినట్లు- సమాచారం. అయితే ఈ అంశంపై వైద్యులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది. దీంతో 137 రోజుల తర్వాత వల్లభనేని వంశీ ఇటీ-వల జైలు నుంచి విడుదలయ్యారు. అదీకాక అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇరు వర్గాల వాదనలను సుప్రీంకోర్టు విని.. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో సైతం వంశీకి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష నగదు, ఇద్దరు వ్యక్తుల షూరిటీ-తోపాటు- వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ వంశీకి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

నిజామాబాద్: తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు.

# తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్:తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం



హైదరాబాద్: ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

## వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు- అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు- నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి.

## జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపిచీఫ్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఆ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 284 అర్జీలు

**పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో ఆలస్యం చేయకుండా పరిష్కారం చూపాలి : జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూలై 07**




రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలసి సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ కలసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే మెడికల్ క్యాంపు, త్రాగునీటి సౌకర్యం, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల కు వీల్ చైర్స్ ఏర్పాటు వచ్చిన అర్జీదారులకు ఎటువంటి సౌకర్యాలు అందిస్తున్నారో పరిశీలించారు. ప్రతి కౌంటరు దగ్గరకు వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో ప్రజల దగ్గర నుండి వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. అందులో బాగంగా శ్రీమతి బారతి వైఫ్ ఆఫ్ ఆనంద్ అనే మహిళ మేము తిరుపతి ఐస్ మహల్ దగ్గర నివాసం ఉంటూన్నామని తెలిపారు. తన భర్త 24 జనవరి 2023 ప్రమాదవశాత్తు మృతిచెందారని మాకు 3 పిల్లలని తెలిపారు. మాకు ఎటువంటి ఆదాయం లేదన్నారు. ఆ సమయములో తన భర్తకు సంబంధించి చిగురువాడ, ఉత్తరపు కండ్రిగ సమీపములో ఉన్నటువంటి ప్లాట్ ను తన భర్త మరణించిన 4 వ రోజున వేరే వాళ్ళపై ప్లాట్ ట్రాన్స్ఫర్ చేసుకున్నారని, మేము ఎవరు ఎవరికీ ఎటువంటి రిజిస్టరు చేయకనే మర్చుకున్నారని ఆవేదనతో తెలియపరిచారు. గతంలో నారా లోకేష్ గారి దృష్టికి తెసుకొని వెళ్ళమని తెలిపారు అప్పుడు సంబందిత శాఖ వారికి ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి న్యాయం చేయాలనీ ఆదేశించారని తెలిపారు. అప్పటి అధికారులు రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లుగా తెలిపారు కానీ మాకు న్యాయం జరగలేదు. కానీ వారి నుండి ఎటువంటి స్పందన లేదని తెలిపారు . ఎదురు చూడడం తప్ప ఏమి జరగలేదని వారి ఆవేదనను తెలియపరిచి తమకు ప్లాట్ వచ్చే విదంగా న్యాయం చేయాలనీ మంత్రి గారిని కోరారు. భారతి అనే మహిళా మాటలు విన్న మంత్రి మరియు కలెక్టర్ సంబందిత రిజిస్ట్రేషన్ అధికారిని పిలిచి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విబిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్దుల వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకొని వారికి తగిన న్యాయం చేస్తామని వారికీ తెలిపారు. అలాగే మిగిలిన వారి వద్ద నుండి అర్జిలను స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలసి సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, రెవెన్యూ అధికారి జి నరసింహులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -149, పంచాయతీ రాజ్ -24, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -3, సర్వే ల్యాండ్ రికార్డ్స్- 12, హొం శాఖ -13, సివిల్ సప్లైస్ -10, స్కూల్ ఎడ్యుకేషన్ -13, హయ్యర్ ఎడ్యుకేషన్ -1,

పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్-3, రూరల్ పావర్టీ -5, విద్యుత్ శాఖ-2, ఎ పి ఎస్ డబ్ల్యుఇ ఆర్ ఐ ఎస్ -28, ఏపీఐఐసి -1, సోషల్ వెల్ఫేర్-4, మెడికల్ డిపార్టుమెంటు -1, పబ్లిక్ హెల్త్ -1, డి ఎం అండ్ హె ఓ -1, , ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -1, ఆర్ అండ్ బి -1, జల వనరుల శాఖ -1, , మత్స్య శాఖ -1 నేషనల్ హైవే - 4, సమగ్ర శిక్ష -1, బి సి వెల్ఫేర్ -1, రూరల్ డెవలప్మెంట్ -3, మొత్తం 284 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తి -ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల:ఉత్తేజిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రజలు ఏడాది పాలనలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని హెచ్ కొట్టాల,కొమ్మూరు కొట్టాల,గొర్లగుట్ట,గ్రామాలలో ఆయనపర్యటించారు.ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,కూటమి నాయకులు సందర్శించి ఇంటింటి పర్యటనచేపట్టారు.కాలనీలలోని ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరం పట్టణంలోని గెస్ట్ హౌస్ లోని ఫ్యాక్టరీ సమస్యల పైన ఫ్యాక్టరీ ఓనర్స్ తో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీల సమస్యలపైన సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.అనంతరం డిఎల్ డిఓ నరసింహారెడ్డి,మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలోని 384 మంది మండలంలోని 1212 మంది అత్యధిక పేదవాళ్లు ఉన్నారని వారిని దత్తతకు తీసుకొని వారిని అభివృద్ధి బాటలోకి నడిపించాలని అన్నారు.కార్యక్రమంలోనాయకులు ఎల్లనాగయ్య,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులు రఘుతులోత్మరావు,వెంగన్న,రామచంద్రారెడ్డి,రవి,జయరాముడు,మద్ది రెడ్డి,బ్రహ్మయ్య,రమణ,
నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తి -ఎమ్మెల్యే కోట్ల





**బేతంచర్ల:ఉత్తేజిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రజలు ఏడాది పాలనలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని హెచ్ కొట్టాల,కొమ్మూరు కొట్టాల,గొర్లగుట్ట,గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,కూటమి నాయకులు సందర్శించి ఇంటింటి పర్యటనచేపట్టారు.కాలనీలలోని ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు.అనంతరం పట్టణంలోని గెస్ట్ హౌస్ లోని ఫ్యాక్టరీ సమస్యల పైన ఫ్యాక్టరీ ఓనర్స్ తో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీల సమస్యలపైన సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.అనంతరం డిఎల్ డిఓ నరసింహారెడ్డి,మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలోని 384 మంది మండలంలోని 1212 మంది అత్యధిక పేదవాళ్లు ఉన్నారని వారిని దత్తతకు తీసుకొని వారిని అభివృద్ధి బాటలోకినడిపించాలని అన్నారు.కార్యక్రమంలోనాయకులు ఎల్లనాగయ్య,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులు రఘుతులోత్మరావు,వెంగన్న,రామచంద్రారెడ్డి,రవి,జయరాముడు,మద్ది రెడ్డి,బ్రహ్మయ్య,రమణ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం: గిత్త జయసూర్య






**మొహరం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.**

**విస్తృతంగా గ్రామాల్లో సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 7**



: కుల మతాలకు అతీతంగా నిర్వహించే మొహరం వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం మిడుతూరు మండలంలోని వీపనగండ్ల గ్రామంలో పాల్గొని పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మూడు వేల రూపాయలు ఉన్న వితంతు, వృద్ధాప్య పెన్షన్ నాలుగు వేల రూపాయలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి అన్నారు. వికలాంగులకు నాలుగు వేల రూపాయలు ఉన్న పెన్షన్ రూ 6000ల కు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కిందన్నారు. గత వైసిపి పాలనలో రోడ్లకు పడిన గుంతలను పూడ్చలేకపోయారని ఆయన విమర్శించారు. గ్రామపంచాయతీల లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆగస్టు 15 తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు సన్న హాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వీపనగండ్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటిస్తున్న సందర్భంగా ఓ వ్యక్తి తనకు బోదకాలుతో ఇబ్బంది పడుతున్నామని పెన్షన్ ఇప్పించవలసిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారులను సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఓ మహిళ తనకు ఇంటి స్థలం లేదని ఎమ్మెల్యే ఇప్పించవలసిందిగా అడిగిన వెంటనే ఆమెకు ఇంటి స్థలం ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మిడుతూరు మండలంలోని చెరుకుచ ర్ల తిమ్మాపురం గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి,మండల కన్వీనర్లు ఖాతా రమేశ్వర్ రెడ్డి ,పలుచాని మహేశ్వర్ రెడ్డి , వీపనగండ్ల మాజీ ఉపసర్పంచ్ మనోహర్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, పార్టీ నాయకులు ,క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిడుతూర్ ఎస్సై ఓబులేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## మండలంలో యూరియా కొరత లేదు: ఏ.ఓ జి.మల్లేష్ కుమార్



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 7**

సి.బెళగల్ మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. సి.బెళగల్ మండలంలో దాదాపుగా 150 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, యూరియా కావలసిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించి యూరియాను తీసుకోవాల్సిందిగా తెలిపారు. పోలకల్, సి.బెళగల్, ముడుమాల తోపాటు అన్ని రైతు సేవ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఎరువుల దుకాణదారులు ఎంఆర్పి ధరల కన్నా అధికంగా ధరలకు యూరియాను, రసానికి ఎరువులను అమ్మితే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. రైతు తప్పనిసరిగా దుకాణదారుడు దగ్గర నుంచి రసీదు,బిల్లులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ బూత్ స్థాయి అధికారులకు శిక్షణా తరగతులు... మధు సుధాకర్.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 7:** భారతదేశ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ బూతు స్థాయి అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ మధు సుధాకర్ సోమవారం తెలిపారు . ఈ శిక్షణా తరగతులు ఆత్మకూర్ ఆర్డీవో నాగజ్యోతి, నందికొట్కూర్ తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణా తరగతులలో 50 మంది బూత్ స్థాయి అధికారుల ను ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణ తరగతులలో ఓటర్ల జాబితా తయారీ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నందికొట్కూరు మండల వ్యవసాయ ఆత్మ సమావేశ భవనంలో ఈ శిక్షణ తరగతులు ఈనెల 8వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**



బేతంచర్ల మండల చెందిన రమేష్,కుటుంబానికి ఆయనతోపాటు వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి 2007-2008 బ్యాచ్ స్నేహితులు తమ వంతు ఆర్థిక సహాయాన్నిఅందించారు.స్నేహితులంతా కలిసి సేకరించిన రూ55 వేలు నగదును సోమవారం ఆ కుటుంబానికి అందజేసి అండగా ఉంటామని భరోసాన్నిచ్చారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా పవిత్రోత్సవాలు

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 07.**



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా జూలై 07న సోమవారం ఉదయం నుండి శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, అభిషేకం, అలంకారం, అర్చన, నివేదన చేపట్టారు. ఉదయం 09.00 - 10.00 గం.ల వరకు పంచమూర్తుల ఉచ్చవర్లకు స్నపనతిరుమంజనం, అలంకారం నిర్వహించారు.సాయంత్రం కలశ స్థాపనం, కలశ పూజ, అగ్ని కార్యం, హొమం, లఘు పూర్ణాహూతి, గ్రంధి పవిత్ర ప్రతిష్ట నిర్వహిస్తారు.జూలై 08న
ఉదయం గ్రంథి పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాలపూజ
, హొమం చేపడతారు.జూలై 09న ఉదయం మహాపూర్ణాహుతి, కలశోధ్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు అధికారులు కరువు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 7**



**ఎంపీడీఓ కార్యాలయంలో సరైన ముగ్గురు మండల స్థాయి అధికారులు**

**తహసిల్దార్ ఆఫీసులో హాజరైన తహసిల్దార్, అగ్రికల్చర్ అధికారి**

**పిజిఆర్ఎస్ కు హాజరుకాని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు**

సి.బెళగల్ మండలంలోని ప్రతి గ్రామంలో వాటర్ ట్యాక్స్ లక్ష్యాలను చేయాలని తహసిల్దార్ వెంకటలక్ష్మి వీఆర్వోలను ఆదేశించారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన వ్యక్తులు రేషన్ కార్డులో తమ పేరు తొలగించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే చింతమాను పల్లె గ్రామానికి చెందిన రైతు రీ సర్వే తర్వాత ఆన్లైన్లో తన భూమి తక్కువగా ఉందని, మరల భూమిని కొలిచి రికార్డులో ఉన్న విధంగా ఆన్లైన్లో ఎక్కించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక్కు వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం విఆర్వోలతో సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో వాటర్ ట్యాక్స్ లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కు తహసిల్దార్, అగ్రికల్చర్ అధికారి, వీఆర్వోలు హాజరయ్యారు. మండల పరిషత్ నందు నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కు ఎంపీడీఓ రాణెమ్మ, ఆర్డబ్ల్యూఎస్ గోనే నాయక్, ఏపీఓ రామన్న మాత్రమే హాజరయ్యారు. పిజిఆర్ఎస్ కు విద్యాశాఖ, హౌసింగ్, వెలుగు, వైద్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖ, వెటర్నరీ, సెరికల్చర్, కు చెందిన మండల స్థాయి అధికారులు గై హాజరయ్యారు.

ఉత్తేజిత దినపత్రిక



# రొట్టెల పండగ ప్రారంభం
## స్వర్ణాల చెరువు తీరంలో భక్తుల రద్దీ

నెల్లూరు(నగరపాలకసంస్థ):మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా రొట్టెల పండగ ఆదివారం ప్రారంభమైంది. 12 మంది అమరవీరుల సమాధులను దర్శించుకునేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు. మొక్కులు తీర్చుకునేందుకు కావాల్సిన రొట్టెలతో స్వర్ణాల చెరువు దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మొహర్రం నెల షహదత్ రోజు నుంచి ప్రారంభమయ్యే ఈ పండగకు ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ రొట్టెలు మార్పిడి చేసుకుంటే కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. గతేడాది మొక్కులు పూర్తయినవారు ఈ ఏడాది రొట్టెలను వదులుతున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. సోమవారం రాత్రి బారాషహీదుల గంధ మహోత్సవం జరగనుండడంతో దర్గా ఆవరణలో పెద్దఎత్తున వేచి ఉన్నారు. రాష్ట్ర పండగ కావడంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## పండుగ వాతావరణంలో మెగా పిటీఎం నిర్వహించాలి : మండల ప్రత్యేక అధికారి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 7**



పిల్లల విద్యావికాసం, వారి అభివృద్ధి ప్రదానాంశాలుగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం-పిటియం 2.0) నిర్వహించాలని సి.బెళగల్ మండల ప్రత్యేక అధికారి వి.రంగనాథ బాబు అన్నారు. సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనం నందు ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పిటీఎం 2.0 విజయవంతంగా నిర్వహించాలని, అందుకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందించాలని తెలిపారు. మెగా పిటీఎం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి పాఠశాలలో విద్యా సంబంధిత ప్రగతి, మౌలిక సదుపాయాల ఆవశ్యకత, కార్యచరణ ప్రణాళికలను తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు .తల్లిదండ్రులకు ఆటపాటలతో కూడిన వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులందరికీ రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం కింద ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి గ్రూప్ ఫోటోలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి రెండు మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, ఆదం భాష, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రూ.100తో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్




## గ్రామ/వార్డు సచివాలయాల్లో త్వరలో ప్రారంభం

అమరావతి: గ్రామ/వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లు త్వరలో జరగనున్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10లక్షల లోపు ఉంటే రూ. 100, ఆపైన ఉంటే రూ. 1,000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ/వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. మిగిలిన వాటిని యథావిధిగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తుచేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. వీటికి మ్యుటేషన్‌లు సకాలంలో జరగడం లేదని, తహసీల్దారు కార్యాలయాల సిబ్బంది పదేపదే తిప్పుతున్నారన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయి. గత ఏడాదిలో సుమారు 55 వేల ఫిర్యాదులు ఇలా ప్రభుత్వానికి అందాయి. మరోవైపు.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలి అనే ఉద్దేశంతో కొందరు ఉంటున్నారు. దీనివల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. ఫలితంగా పలు సమస్యలు తలెత్తుతున్నాయి.

**మరింత సులువు..**

గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా మరణ ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలు చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్ర ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని అంచనా వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాల నమోదు (మ్యుటేషన్) ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఈ-పాస్‌బుక్ కూడా జారీ అవుతుంది. వారసులుగా ఉన్న వారి నుంచి ఈ-కేవైసీ సైతం తీసుకుంటారు. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు జారీచేసిన ఆదేశాల ప్రకారం.. రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. దీనికి అనుగుణంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. ఇందుకు కనీసం రెండు, మూడు నెలల సమయం పట్టనుంది. గత వైకాపా పాలనలో గ్రామ/వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. ఇప్పుడు వారసత్వ భూములకే రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ రిజిస్ట్రేషన్‌లు ఎలా చేయాలన్న దానిపై డిజిటల్ అసిస్టెంట్లకు మరోదఫా శిక్షణ ఇచ్చే అవకాశముంది.

# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా ?

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచి పోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్ధాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల



మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్ధతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కల ను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు,
ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో వివరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని

గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# పాత పన్ను విధానం రద్దు..



కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానంపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టి ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దు చేస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో పాత పన్ను విధానం రద్దుపై కీలక అప్డేట్ ఇచ్చారు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇంతకీ ఆమె ఏం చెప్పారంటే.

కొత్త పన్ను విధానంలోకి ఇప్పటికే 70 శాతానికిపైగా ట్యాక్స్ పేయర్లు మారిపోయినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంపైనే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు. ఈ కొత్త విధానాన్ని ఆకర్షమీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం కొనసాగుతోంది. దీనిపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక అప్డేట్ ఇచ్చారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని కుండ బద్దలు కొట్టేశారు. ఇండియా టుడే బిజినెస్ టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ ఈ మేరకు పాత పన్ను విధానం రద్దుపై స్పష్టత ఇచ్చారు.'ట్యాక్స్ పేయర్లందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదని సమాధానం ఇచ్చారు. ట్యాక్స్ ఫైలింగ్ ప్రక్రియ సరళంగా ఉండాలనే ఉద్దేశంతోనే కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. అలాగే కొత్తగా తీసుకురానున్న ఆదాయపు పన్ను చట్టం గురించి మాట్లాడారు. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో మార్పులు, చేర్పులతో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కొత్త పన్ను చట్టం బిల్లును ప్రవేశపెడతామని, ఆ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

మరోవైపు.. వస్తు సేవల పన్ను శ్లాబుల కుదింపు, రేట్ల తగ్గింపు ఓ కొలిక్కి వచ్చిందన్నారు నిర్మలా సీతారామన్. దీనిపై త్వరలోనే జీఎస్టీ మండలి ఓ నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం 5, 12,18,28 శాతం చొప్పున మొత్తం 4 శ్లాబులు అమలవుతున్నాయని గుర్తు చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, రేట్ల సరళీకరణకు సంబంధించిన కసరత్తు ఇప్పటికే పూర్తయినట్లు చెప్పారు. జీఎస్టీ మండలిలో త్వరలోనే ఈ అంశంపై నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను వ్యక్తిగతంగా రేట్లతో పాటు శ్లాబుల సంఖ్య కూడా తగ్గించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులకు ఊరట కల్పించారన్న ప్రచారాన్ని కొట్టి పారేశారు ఆర్థిక మంత్రి. మూల ధన వ్యయం తగ్గలేదని రూ.11.21 లక్షల కోట్లు పెరిగిందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో దీని వాటా 4.3 శాతంగా ఉందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.







# 'క్రెడిట్ కార్డ్' కొత్త రూల్స్..

**దిగ్గజ బ్యాంక్ ప్రకటన.. కొత్త ఛార్జీలు, కండీషన్లు**


క్రెడిట్ కార్డు యూజర్లకు బిగ్ అలర్ట్. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. క్రెడిట్ కార్డు రూల్స్ మార్చినట్లు తెలిపింది. కొత్త వడ్డీ రేట్లు, కండీషన్లు, ఫీచర్లు ఫిబ్రవరి 20వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

క్రెడిట్ కార్డు వినియోగదారులకు బిగ్ షాకిచ్చింది దిగ్గజ ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 20, 2025 నుంచే అమలులోకి వస్తాయని తెలిపింది. కొత్త మార్పుల్లో యాన్యువల్ పర్సెంటేజ్ రేట్ లో మార్పు, ఫ్యూయల్ ఫీ, సర్‌చార్జీ మాఫీ, స్టేట్మెంట్, పేమెంట్ డ్యూ టేడ్, ఎడ్యుకేషన్ ఫీ పేమెంట్స్, రైల్వే లాంజ్ యాక్సెస్, యాడ్ ఆన్ కార్డ్ ఫీ, కార్డ్ రీప్లేస్‌మెంట్ ఫీ వంటి కీలక అంశాలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు బిల్లులు పూర్తిగా చెల్లించలేక కనీస పేమెంట్ చేసినప్పుడు ఏపీఆర్ అనేది కీలకంగా మారుతుంది. ఏపీఆర్ రేటు ప్రకారం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. అందుకే క్రెడిట్ కార్డు యూజర్లు ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. స్టేట్‌మెంట్, పేమెంట్ డ్యూ డేట్..ఫస్ట్ మిలేనియా, ఫస్ట్ వెల్త్, ఫస్ట్ స్వైప్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన స్టేట్మెంట్ డేట్ అనేది ప్రతి నెలా 20వ తేదీగా ఉంటుందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. అయితే, పేమెంట్ డ్యూ డేట్ మాత్రం 15 రోజులుగానే ఉంటుందని స్పష్టం చేసింది.థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్‌తో ఎడ్యుకేషన్ ఫీ చెల్లింపులు..క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఎడ్యుకేషన్ ఫీస్ చెల్లించినట్లయితే 1 శాతం ఫీ పడుతుంది. కనీస ఫీ రూ.249గా ఉంటుంది.

అలాగే స్కూల్, కాలేజీలోని పీఓఎస్ మెషీన్ల ద్వారా పేమెంట్స్ చేస్తే ఎలాంటి ఫీ ఉండదు.ఫ్యూయల్ ఫీ, సర్‌ఛార్జీ మాఫీ..ఒక స్టేట్మెంట్ సైకిల్‌లో ఫ్యూయల్ చెల్లింపులు రూ.30 వేలు దాటినట్లయితే 1 శాతం ఫీ కట్టాల్సి వస్తుంది. గరిష్ఠంగా రూ.300 వరకు సర్‌ఛార్జీ మాఫీ వస్తుంది.

# పెన్నీ స్టాక్ అదుర్స్..

**ఐదేళ్లలోనే లక్షకు రూ. 4 కోట్లు వచ్చాయ్.. అద్భుతం చేసిన షేరు ...**




భారత స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్తున్నాయి. మెక్సికో, కెనడా ప్రొడక్ట్స్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై వెనక్కి తగ్గారు. 30 రోజుల పాటు సుంకాల అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మార్కెట్లలో మళ్లీ కొనుగోళ్ల జోష్ నెలకొంది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఏకంగా 1300 పాయింట్లకుపైగా పెరిగింది. ఇక ఒక స్టాక్ ఇన్వెస్టర్లకు అద్భుత లాభాలు అందిస్తోంది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి సెషన్లో భారీగా పడిపోగా.. ఇవాళ మాత్రం దూసుకెళ్తున్నాయి. తొలుత అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో ఉత్పత్తులపై 25 శాతం, చైనాపై 10 శాతం దిగుమతి సుంకాల విధింపు ప్రకటించగా.. ట్రేడ్ వార్ భయాలతో అంతర్జాతీయ అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అయ్యాయి. అయితే తాజాగా మెక్సికో, కెనడా వంటి దేశాలు సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. తాత్కాలికంగా ఈ సుంకాల విధింపును నెల రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు అమెరికా అధ్యక్షుడు. చైనా ప్రతిస్పందించని నేపథ్యంలో.. ట్రంప్ సుంకాల్ని ఆ దేశానికి అమలు చేశారు.అయితే ఇలా ట్రంప్ సుంకాల విధింపుపై వెనక్కి తగ్గగా స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల కళ కనిపిస్తోంది. వార్త రాస్తున్న సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 1400 పాయింట్లకుపైగా పెరగ్గా 78,550 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 380 పాయింట్ల లాభంతో 23,700 మార్కుపైన ఉంది.ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లకు కాసుల పంట పండించిన ఒక స్టాక్ గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఇదే రాజ్ రేయాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. 1993లో స్థాపించిన ఈ కంపెనీ సిల్వస్సాలో ఉంది. పాలిస్టర్ చిప్స్ తయారీ, ట్రేడింగ్‌లో ఉంది. ఈ కంపెనీ ప్రొడక్ట్ లిస్టులో ట్రైలోబాల్, కొట్లక్, ఫైర్ రెటర్డెంట్, ఆక్టా లోబల్ యార్న్ వంటివి ఉన్నాయి. ఇక తన ఉత్పత్తుల్ని పలు దేశాలకు ఎగుమతి చేస్తుంది. ఇందులో బ్రెజిల్, చిలీ, కొలంబియా, ఈజిప్ట్, పెరూ, స్పెయిన్, సిరియా, థాయిలాండ్, వియత్నాం వంటివి ఉన్నాయి.ఇక ఈ స్టాక్ మాత్రం ఇన్వెస్టర్లకు గత కొంత కాలంగా అద్భుతమైన రిటర్న్స్ అందిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ స్టాక్ ధర %చీజు% లో రూ. 20.03 వద్ద ఉండగా.. ఐదేళ్లలో ఇన్వెస్టర్లకు ఏకంగా 39,960 శాతం పెరిగింది. అంటే ఈ క్రమంలోనే స్టాక్ ధర రూ. 0.05 నుంచి ప్రస్తుత స్థాయికి పెరగ్గా.. లక్ష పెట్టుబడిని రూ. 4 కోట్లు చేయడం విశేషం.దీంతో ఇందులో పెట్టుబడి పెట్టిన వారికి కాసుల పంట పండిందని చెప్పొచ్చు.

---

జాతీయం
అంతర్జాతీయం



## అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

**భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం**

న్యూయార్క్:జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమీ పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**



**హైదరాబాద్:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి.

# అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !



అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతు న్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజ్రీవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజ్రీవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్**

**మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు**



వాషింగ్టన్: అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా

ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.


# యూపీఐ మోసాలకు చెక్

**చెల్లింపు కోసం మొబైల్‌కు రిక్వెస్ట్ పంపే పద్ధతికి స్వస్తి**

**చురుకుగా పరిశీలిస్తున్న ఎన్‌పీసీఐ**

హైదరాబాద్: డిజిటల్ చెల్లింపుల్లో ముఖ్యంగా యూపీఐ విధానంలో మోసాలను అరికట్టేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా జరిగే లావాదేవీల్లో కొన్ని మార్పులు చేసేందుకు యోచిస్తోంది. ఇందులో భాగంగానే, వినియోగదారుల నుంచి వ్యాపారులు డబ్బు వసూలు చేసుకునేందుకు అమల్లో ఉన్న 'కలెక్ట్/పుల్ రిక్వెస్ట్' పద్ధతిని దశలవారీగా నిలిపి వేయాలని యోచిస్తోంది. ఈ విషయమై బ్యాంకులు, సంబంధిత భాగస్వాములతో ఎన్‌పీసీఐ చర్చలు నిర్వహిస్తోంది.

**ఏమిటిది?:** మీరు ఒక దుకాణానికి వెళ్లారనుకోండి.. అక్కడ కొనుగోళ్లు పూర్తి చేశాక, బిల్లింగ్ చేసే వ్యక్తి యూపీఐతో అనుసంధానమైన మీ ఫోన్ నంబరు అడుగుతారు. మీరు చెప్పిన యూపీఐ యాప్‌లోకి లేదా సంక్షిప్త సందేశం రూపంలో ఆ మొత్తాన్ని చెల్లించేందుకు వీలుగా 'కలెక్ట్ /పుల్ రిక్వెస్ట్' పంపిస్తారు. మీరు దాన్ని క్లిక్ చేసి, యూపీఐ పిన్ నమోదు చేస్తే, చెల్లింపు పూర్తవుతుంది. దీంతోపాటు సంస్థలు వినియోగదారుల అనుమతితో, వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా డబ్బు డెబిట్ చేసుకుంటున్నాయి. ఉదాహరణకు ప్రతినెలా/ఏడాదికోసారి చెల్లింపులు చేయాల్సి ఉన్నప్పుడు ఏర్పాటు చేసుకునే ఆటో డెబిట్ లాంటి ఏర్పాటన్నమాట. ఈ విధానాన్ని దుర్వినియోగం చేస్తూ మోసగాళ్లు వినియోగదారుల నుంచి డబ్బు కాజేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగాయి. ఈ నేపథ్యంలోనే, వినియోగదారుల ఆర్థిక భద్రత మెరుగుపర్చేందుకు ఎన్‌పీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకోనుంది.



ప్రత్యామ్నాయం ఉందా?: 'పుల్' లావాదేవీలను తొలగిస్తే, వినియోగదారులు 'పుష్' విధానాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అంటే.. వినియోగదారులు తమ ఖాతాల నుంచి స్వయంగా డబ్బును వ్యాపారులు/వ్యక్తులకు పంపించాలి. అంటే, మనం ఎవరికైనా డబ్బు పంపాల్సి వచ్చినప్పుడు, వారి ఫోన్ నంబరు తీసుకుని.. దానికి నగదు పంపడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, చెల్లింపు చేయడం. నిజానికి ఇవే సురక్షిత మార్గాలు. ఇందువల్ల మోసపూరిత లావాదేవీల సంఖ్య తగ్గుముఖం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**ప్రభావం ఎలా?:** పుల్/కలెక్ట్ రిక్వెస్ట్ లావాదేవీలను తొలగిస్తే.. ఆటో డెబిట్, రికరింగ్ చెల్లింపులపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా ఎన్‌పీసీఐ కొత్త పద్ధతి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. వీటిపై త్వరలోనే అధికారిక ప్రకటన రావచ్చు.



## మళ్లీ పెరిగిన బంగారం ధర.. 10 గ్రాములు 92 వేల చేరువకు!

దిల్లీ: దేశీయంగా బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా రూ.92 వేల మార్కుకు చేరువైంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం మరో రూ.700 పెరిగి రూ.98,950కి చేరినట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు పేర్కొంది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది.

దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.98,500 పలుకుతోంది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి బంగారం పెట్టుబడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

## అమెజాన్‌లో పొదుపు చర్యలు.. 14వేల ఉద్యోగాల కోతకు రెడీ!




ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా మేనేజింగ్ విభాగంలోని 14 వేల మందిని తొలగించబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెజాన్ శ్రామికశక్తిలో ఈ సంఖ్య 13 శాతంతో సమానం. ఈ కొలువులు తొలగింపు వల్ల సంస్థకు ఏడాదికి రూ.210 కోట్ల నుంచి రూ.360 కోట్లు ఆదా అవుతుందని అంచనా. ఈ తొలగింపులు చేపడితే ఇ-కామర్స్ సంస్థలో మేనేజర్ల సంఖ్య 1.05 లక్షల నుంచి 91వేలకు తగ్గనుందని 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' తెలిపింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ఇటీవల కమ్యూనికేషన్, సస్టెయినబిలిటీ విభాగాల్లో ఉద్యోగాలను అమెజాన్ తొలగించింది. ఇప్పుడు మేనేజింగ్ విభాగంపై దృష్టిసారించింది. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నుంచే అమెజాన్ ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందులోభాగంగా మేనేజర్లకు వచ్చే డైరెక్ట్ రిపోర్టుల సంఖ్యను పెంచింది. అలాగే, సీనియర్ లెవల్‌లో ఉద్యోగాల నియామకాన్ని కూడా పరిమితం చేసింది. పరిహారానికి సంబంధించిన విధివిధానాలను పునఃసమీక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టింది. తాజాగా ఉద్యోగాల తొలగింపును చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

## డిజీలాకర్‌లో షేర్లు, ఫండ్ వివరాలు

### సెబీ భాగస్వామ్యంతో 1 నుంచి అమలు




దిల్లీ: ఆధార్ వివరాలతో నమోదైతే, మన డాక్యుమెంట్లను డిజిటల్ పద్ధతిలో సురక్షితంగా నిల్వ చేసేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిలాకర్ సేవలు మరింత విస్తృతం అవుతున్నాయి. ఇప్పుడు ఆయా వ్యక్తుల షేర్లు, మ్యూచువల్ ఫండ్ల వివరాలు కూడా డిజిలాకర్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఏప్రిల్ 1 నుంచి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. దేశీయ సెక్యూరిటీస్ మార్కెట్లలో క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న సెక్యూరిటీస్‌లను తగ్గించేందుకు, మదుపర్ల సొమ్ముకు మరింత భద్రత కల్పించేందుకు వీలుగా, డిజిలాకర్‌తో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఇందుకు నేపథ్యం. ఈ ఒప్పందం కింద డిజిలాకర్ వినియోగదార్లు తమ డీమ్యాట్ ఖాతాల్లోని షేర్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల వివరాలను పొందడమే కాకుండా, వాటిని స్టోర్ చేసుకోవచ్చని సెబీ తెలిపింది. ఏకీకృత ఖాతా స్టేట్‌మెంట్‌లు కూడా పొందొచ్చు. డిజిలాకర్ ఖాతాలకు నామినీ పేర్లనూ చేర్చొచ్చని వెల్లడించింది. దీనివల్ల మదుపర్ల డాక్యుమెంట్లను నామినీలు కూడా పరిశీలించుకునే వీలుంటుంది. ఒకవేళ మదుపరి మరణిస్తే, వారి మరణ ధ్రువీకరణ పత్రంలోని సమాచారం ఆధారంగా వినియోగదారు ఖాతా వివరాలను డిజిలాకర్ సిస్టమ్ మార్పులు చేయనుంది. తద్వారా వినియోగదారు మరణానంతరం, నామినీగా చేర్చిన వ్యక్తులను ఎస్ఎమ్ఎస్, ఇ-మెయిల్ ద్వారా డిజిలాకర్ నోటిఫై చేస్తుంది. దీంతో మరణానంతరం వినియోగదారు సెక్యూరిటీస్/ ఫండ్‌లనూ నామినీ వ్యక్తులు సులభంగా నిర్వహించే వీలుంటుంది. ఈ సేవల కోసం తమ వద్ద నమోదు కావాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, ఆర్‌టీఏలు, డిపాజిటరీస్‌లను డిజిలాకర్ కోరింది. ఫలితంగా మదుపర్లు తమ డీమ్యాట్ ఖాతాల వివరాలు, మ్యూచువల్‌ఫండ్ వివరాలను సులభంగా పొందగలుగుతారు. మదుపరి మరణిస్తే, ఆ సమాచారాన్ని కేఆర్ఏలు డిజిలాకర్‌కు చేరవేస్తాయి.

## ఎంజీ కామెట్ ఈవీ 2025 విడుదల!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కామెట్ విద్యుత్ కారు 2025 ఎడిషన్‌ను లాంచ్ చేసింది. ఈ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ కారు ధరను రూ.4.99 లక్షలుగా (ఎక్స్- షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. బ్యాటరీ-యాజ్-ఏ-సర్వీస్ ఆప్షన్‌లో భాగంగా తీసుకొచ్చారు. అంటే బ్యాటరీకి కిలోమీటర్‌కు రూ.2.5 చొప్పున అద్దె రూపంలో కంపెనీకి చెల్లించాల్సి ఉంటుంది.

## ఎయిర్‌టెల్, జియో బాటలో వొడాఫోన్.. స్టార్‌లింక్‌తో చర్చలు!

ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా తన నెట్‌వర్క్ సేవల్ని మరింత మెరుగుపరుచుకొనేందుకు చాలా కాలంగా కృషి చేస్తోంది. యూజర్లందరికీ వేగవంతమైన ఇంటర్నెట్ సేవల్ని అందించాలని చూస్తోంది. అందులో భాగంగానే ఎలాన్‌మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో చర్చలు జరుపుతోంది. ఈ విషయాన్ని కంపెనీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా వెల్లడించింది. తన సర్వీస్ నాణ్యతను మెరుగుపరిచుకొని, టెలికాం సేవల్ని మరింత విస్తరించడానికి స్పేస్‌ఎక్స్‌తో పాటు ఇతర శాట్‌కామ్ ప్రొవైడర్లతో చర్చలు జరుపుతున్నట్లు వొడాఫోన్ ఐడియా తెలిపింది. ఈ విషయంపై కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జగ్బీర్‌సింగ్ ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడారు. కంపెనీ వ్యూహంలో భాగంగా తదుపరి నిర్ణయాలు ఉంటాయని వెల్లడించారు.

## మదుపర్ల సంపద.. మళ్లీ రూ.400 లక్షల కోట్ల పైకి

**3 రోజుల్లోనే రూ.13.82 లక్షల కోట్ల లాభం**

**డాలర్ ఏ రూ.86.37**

**ఎఫ్ఐఐ విక్రయాలు - రూ.1096.50 కోట్లు**

**డీఐఐ కొనుగోళ్లు- రూ.2140.76 కోట్లు**



స్టాక్ మార్కెట్లు వరసగా మూడో రోజూ లాభాలతో ముగిశాయి. ఇటీవలి పతనం నేపథ్యంలో, షేర్లు తక్కువ ధరల వద్ద లభిస్తున్నందున, కొనుగోళ్లకు మదుపర్లు మొగ్గు చూపడం ఇందుకు దోహదం చేసింది. ఉక్కు దిగుమతులపై సుంకం విధింపు ప్రకటనతో, లోహ రంగాల షేర్లు రాణించడమూ కలిసొచ్చింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 19 పైసలు పెరిగి 86.37 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు ధర 0.01% పెరిగి 70.55 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ బుధవారం రూ.5.15 లక్షల కోట్లు పెరిగి రూ.4,05,00,918.63 కోట్ల (4.68 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. మూడు రోజుల్లో మదుపర్ల సంపద రూ.13,82,485.70 కోట్లు పెరగడం గమనార్హం. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ సుమారు నెల రోజుల తర్వాత రూ.400 లక్షల కోట్ల ఎగువకు చేరింది.

స్వల్ప శ్రేణిలో కదలికలు..: సెన్సెక్స్ క్రితం ముగింపు (75,301.26)తో పోలిస్తే 172 పాయింట్ల లాభంతో 75,473.17 వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత 75,201.48 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి దిగివచ్చిన సూచీ.. స్వల్ప శ్రేణికి లోబడి చలించింది. మళ్లీ కొద్దిగా పుంజుకుని 75,568.38 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 147.79 పాయింట్ల లాభంతో 75,449.05 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 73.30 పాయింట్లు లాభపడి 22,907.60 పాయింట్ల వద్ద స్థిరపడింది.

**17 షేర్లు రాణించాయ్:** సెన్సెక్స్ 30 షేర్లలో 17 రాణించగా.. 13 డీలాపడ్డాయి. టాటా స్టీల్ 2.52%, జొమాటో 2.34%, పవర్‌గ్రిడ్ 2.27%, అల్ట్రాటెక్ సిమెంట్ 2.20%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1.56%, ఎల్అండ్‌టీ 1.46%, అదానీ పోర్ట్స్ 1.23%, ఎన్‌టీపీసీ 1.13% లాభపడ్డాయి. టెక్ మహీంద్రా 2.43%, టీసీఎస్ 1.6%, ఐటీసీ 1.55%, ఇన్ఫోసిస్ 1.38%, హెచ్‌సీఎల్ టెక్ 0.96%, సన్‌ఫార్మా 0.87% నష్టపోయాయి.

## ఏడేళ్ల పాటు అప్‌డేట్స్‌తో గూగుల్ పిక్సెల్ 9A



గూగుల్ సంస్థ పిక్సెల్ 9A మొబైల్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. గతేడాది ఆగస్టులో పిక్సెల్ 9 సిరీస్‌లో 9, 9 ప్రో, 9 ప్రో ఎక్స్‌ఎల్, 9 ప్రో ఫోల్డ్‌ను లాంచ్ చేసింది. వాటిలో వినియోగించిన టెన్సర్ జీ4 ప్రాసెసర్‌తోనే తాజాగా పిక్సెల్‌ని తీసుకొచ్చారు. యాపిల్ సంస్థ అందుబాటు ధరలో ఐఫోన్ 16ఈను ఇటీవల లాంచ్ చేయగా.. దానికి పోటీగా పిక్సెల్‌ని గూగుల్ తీసుకురావడం గమనార్హం. 9 సిరీస్ హైఎండ్ మోడళ్లలోని కొన్ని ఫీచర్లు మినహాయించి ఈ మొబైల్ తీసుకొచ్చారు. ఇది 8 జీబీ ం 128 జీబీ వేరియంట్, 8 జీబీ ం 256 జీబీ వేరియంట్లలో లభిస్తుంది. ధర రూ.49,999 నుంచి ప్రారంభమవుతుంది. హైఎండ్ వేరియంట్ ధర రూ.56,999గా నిర్ణయించారు. ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ డిజిటల్, క్రోమా స్టోర్లలో ఏప్రిల్ నుంచి అందుబాటులోకి వస్తాయి. ఫలానా తేదీ అని మాత్రం వెల్లడించలేదు.

## కార్ల ధరలకు రెక్కలు.. మారుతీ, టాటా బాటలోనే హ్యుందాయ్, హోండా




దిల్లీ: వాహన ప్రియులకు దేశీయ కార్ల తయారీ కంపెనీలు ఒక్కొక్కటిగా షాకిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుంచి తమ కార్ల ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రముఖ కంపెనీలైన మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, కియా ఇండియా వచ్చే నెల నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించాయి. తాజాగా హ్యుందాయ్, హోండా సైతం ధరలను పెంచుతున్నట్లు వెల్లడించాయి.

తయారీ వ్యయం, ముడి సరకు ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగిన కారణంగా కార్ల ధరలను మూడు శాతం మేర పెంచుతున్నట్లు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. గరిష్ఠంగా 3 శాతం మేర ఈ పెంపు ఉంటుందని పేర్కొంది. మోడల్‌ను బట్టి ఈ పెంపు వర్తిస్తుంది. ఈ ఏడాది వాహన ధరల సవరణ చేపట్టడం ఇది రెండోసారి. జనవరిలో రూ.25 వేల వరకు వాహన ధరలను పెంచింది. రూ.5.98 లక్షల నుంచి రూ.46.3 లక్షలు విలువ చేసే వివిధ మోడళ్లను హ్యుందాయ్ దేశీయంగా విక్రయిస్తోంది.

హోండా సైతం అన్ని కార్ల ధరలను ఏప్రిల్ నుంచి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి ఖర్చులను ఇందుకు కారణంగా చూపింది. అన్ని మోడళ్లకు ఈ పెంపు వర్తించనుంది. అయితే, ఎంతమేర పెంచేదీ మాత్రం కంపెనీ వెల్లడించలేదు. మారుతీ సుజుకీ 4 శాతం మేర పెంపు ప్రకటించగా.. టాటా మోటార్స్ 2 శాతం, కియా 3 శాతం చొప్పున ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.





## రియల్‌మీ నుంచి రెండు కొత్త మొబైల్స్!

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ మరో రెండు కొత్త మొబైల్స్ లాంచ్ చేసింది. ఆకర్షణీయమైన లుక్‌తో దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. రియల్‌మీ పీ3 5జీ, రియల్‌మీ పీ3 అల్ట్రా 5జీ పేరిట వీటిని విడుదల చేసింది. 6,000mAh బ్యాటరీ, 16 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వీటిని తీసుకొచ్చారు.

ఉత్తేజిత



# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి




సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమిర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.




# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు




రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్ కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ - టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..



సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్,

# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్



కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం



పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ

దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు.

తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక

ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట.

నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు.

# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్



టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,